**జిల్లాలో శనివారం 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

కర్నూలు, డిసెంబర్ 20 :- జిల్లాలో శనివారం 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ..ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం లోని కుర్నూరు గ్రామం, నందవరం మండలం లోనిపూలచింత గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని రాళ్లదొడ్డి గ్రామం, కోసిగి మండలంలోని ఆగశన్నూరు గ్రామం, మంత్రాలయం మండలంలోని కగళ్ళు గ్రామం, పెద్దకడబూరు మండలంలోని ముచ్చగేరి గ్రామం, ఆదోని మండలంలోని ఆరెకల్ గ్రామం, హోళగుంద మండలంలోని మార్లమడికి గ్రామం, కౌతాళం మండలంలోని కౌతాళం గ్రామం.కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని వి కుంతలపాడు గ్రామం, కల్లూరు మండలం లోని చెట్లమల్లాపురము గ్రామం, వెల్దుర్తి మండలం లోని సర్పరాజుపురము గ్రామం, కోడుమూరు మండలంలోని ఎర్రగుడి గ్రామము,కర్నూలు రూరల్ లోని ర్యామట గ్రామం, గూడూరు మండలంలోని ఆర్ కనాపురము గ్రామం

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 21-12-2024 సంపుటి : 06 సంచిక : 78 పేజీలు : 8 వెల : రూ 3-00


## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



విభారే న్యూస్.. డిసెంబర్ 20..కర్నూల్ ప్రతినిధి కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ మరియు ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయలసీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమావేశంలో పెట్టుబడిదారులతో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో రూ. 14వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయూ చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన



విశాఖపట్నం: త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.


## మరో 24 గంటల్లో ఏపీలోని ఆరు జిల్లాలో భారీ వర్షాలు : వాతావరణ-శాఖ హెచ్చరిక



అమరావతి : రానున్న 24 గంటల్లో ఏపీలోని ఆరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 12 గంటల్లో ఉత్తరం వైపు కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశముందని అధికారులు వెల్లడించారు.రానున్న 24 గంటల్లో ఉత్తర ఈశాన్య దిశగా వాయుగుండంగా కదిలి , ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కాకినాడ అల్లూరి, అనకాపల్లి, విశాఖ మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు భారీ వర్షాలు పడుతాయని స్పష్టం చేసింది. తీరం వెంబడి గంటకు 40-50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని, మరో రెండు రోజులు మత్స్యకారుల చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. కళింగపట్నం-మచిలీపట్నం వరకు అన్ని పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు వివరించారు.

## ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

ఉభయసభలు నిరవధిక వాయిదా



న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు నేటితో ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయసభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు.వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇవాళ్టితో ముగిసినట్లయ్యింది.ఇవాళ ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలన్నారు.

## ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే

**రోడ్డుపైనే చలాన్లు వసూలు- బండి సీజ్**
**ఏపీ పోలీసులకు హైకోర్టు ఆదేశం**




అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నా రని ఇది ?ంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది కోర్టు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్స్ల, సైన్‌బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది. చలాన్లు ?లా వేస్తున్నారు? ఎలా వసూలు చేస్తున్నారు? చట్టం కఠినంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేంటీ? రోడ్లపై తనిఖీలకు ఏర్పాటు చేసిన టీంలు ఎన్ని? అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం విచారరణ మూడు వారాలు వాయిదా వేసింది.

## బీజేపీ ఎంపీల ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ : వైఎస్ షర్మిల



అమరావతి : కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి దృష్టిని మళ్లించడానికి బీజేపీ కొత్త నాటకం ఆడుతుందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదిక ద్వారా ఆరోపించారు అమిత్ షా రాజీనామా చేసి, క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లోపలికి వెళితే బీజేపీ ఎంపీలు అడ్డుకుని పక్కకు తోయడం వారి అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ తోపులాటలో మల్లికార్జున ఖర్గే కిందపడిపోయారని తెలిపారు. బీజేపీ ఎంపీలు వారిలో వారే కొట్టుకుని రాహుల్ గాంధీపై నింద మోపుతున్నారని ఆరోపించారు. వారి ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోందని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలు ఎప్పుడూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటాయని, అంబేద్కర్ జ్ఞాపకాలను చెరిపివేయాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను డిలీట్ చేయాలంటూ 'ఎక్స్'కు కేంద్రం నోటీసులు ఇవ్వడం చూస్తుంటే వారు తప్పు చేశారని అర్థమవుతోందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కాషాయం మూకపై పోరాటం చేస్తూనే ఉంటుందని వెల్లడించారు.

## నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ ఆమోదముద్ర




అమరావతి: ఏపీ రాజధాని అమరావతి కి శుభారంభం.. రాజధాని నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ ఆమోదముద్ర వేసింది. రూ. 6 వేల 750 కోట్లు రుణం ఇచ్చేందుకు బ్యాంక్ పాలకవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు రుణం మంజూరు చేసినట్లు ఏపీ ప్రభుత్వానికి గత రాత్రి సమాచారం అందింది. ఇప్పటికే రూ. 6 వేల 850 కోట్లు రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే. విడతలు వారీగా ఈ రెండు బ్యాంకులు కలిపి మొత్తం రూ.15 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. హడ్కో నుంచి జర్మన్ బ్యాంక్‌తో కలిపి మరో రూ.16 వేల కోట్లు రుణంకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హడ్కో పనులకు వెంటనే ప్రభుత్వం టెండర్లుకు పిలవనుంది. సంక్రాంతి తరువాత పనులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.రాజధాని అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు జగన్ అండ్ కో చేసిన ప్రయత్నాలన్నీ వమ్మయ్యాయి. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా.. ప్రపంచబ్యాంకు రుణం రాకుండా చేసిన కుట్రలన్నిటినీ ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం ఛేదించింది. ముమ్మర యత్నాలతో అమరావతి అభివృద్ధికి రుణ మంజూరుకు ఆమోదముద్ర వేయుంచగలిగింది. కొద్ది రోజుల కిందట రూ.6,800 కోట్ల రుణానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఆమోదించగా.. గురువారం రాత్రి పొద్దుపోయాక ప్రపంచబ్యాంకు బోర్డు అమరావతి అభివృద్ధికి రూ.6,750 కోట్ల అప్పు ఇవ్వడానికి ఆమోదముద్ర వేసింది. వాస్తవానికి 2018లోనే రాజధాని నిర్మాణానికి రుణం మంజూరుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. కానీ ఆ డబ్బు రాకుండా నాటి ప్రతిపక్ష నేత జగన్ అండ్ కో ఎన్నో కుట్రలు పన్నారు. ఈ వ్యవహారంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కీలక పాత్ర పోషించారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. అమరావతి వరదలకు మునిగిపోతుందని.. రుణమిస్తే నీటిపాలవుతుందంటూ పదే పదే ఈ-మెయిల్స్ పంపారు.

## వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ

పులివెందుల,వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ ప్రారంభమయింది. పోలీసు విచారణకు వైఎస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. మనోహర్ రెడ్డిని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ విచారించారు. ఇటీవలే ఈ కేసులో ఏడుగురిని పులివెందుల డీఎస్పీ ప్రశ్నించారు. కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు సునీత, రాజశేఖర్ రెడ్డి, రాంసింగ్ పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

శనివారం 21-12-2024

## విద్యారంగానికి పొంచి ఉన్న ప్రమాదం

అతిపెద్ద జనాభా కలిగిన భారత దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఫలితంగా దేశ భవిష్యత్తు ప్రమాదంలో కనిపిస్తోంది. ఇండియాలోని విద్యారంగం సువిశాలంగా ఉన్నా.. దేశంలో విద్యార్థులు చదువులో ఫెయిలవుతున్నారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం తగిన వనరులు కేటాయించడం లేదు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేందకు చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే వారు లక్షమంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీంతోపాటు దేశంలో పది లక్షల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రిపోర్ట్ లోని ఈ గణాంకాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని.. విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉపాధ్యాయులపై ప్రపంచ నివేదిక 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 44 మిలియన్ల ప్రాథమిక మరియు మాధ్యమిక ఉపాధ్యాయుల అత్యవసర అవసరాన్ని వెల్లడిస్తోంది. ఇందులో సెకండరీ స్థాయిలో పది మందిలో ఏడుగురు ఉపాధ్యాయుల కోసం డిమాండ్ ఉంది మరియు ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులలో సగం మందిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. 2030 నాటికి 15 మిలియన్ల మంది కొత్త ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని అంచనా వేయబడిన సబ్-సహారా ఆఫ్రికా ముఖ్యంగా ప్రభావితమైంది. ఈ డిమాండ్ స్థాయి, దాని భౌగోళిక చిక్కులు మరియు విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తులపై తదుపరి ప్రభావాలను అర్థం చేసుకోవడం గురుత్వాకర్షణను అర్థం చేసుకోవడానికి ప్రాథమికమైనది. పరిస్థితి.ఉపాధ్యాయుల కొరత ప్రపంచ సమస్య, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మాత్రమే కాకుండా యూరప్ మరియు ఉత్తర అమెరికా వంటి అధిక-ఆదాయ ప్రాంతాలలో కూడా ప్రబలంగా ఉంది. మంచి వనరులతో కూడిన విద్యా వ్యవస్థలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతాలు అర్హత కలిగిన అధ్యాపకులను నియమించుకోవడానికి మరియు నిలుపుకోవడానికి కష్టపడుతున్నాయి, విద్యా నాణ్యత మరియు ఈక్విటీకి గణనీయమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా, ప్రైమరీ టీచర్లలో అట్రిషన్ రేట్లు ప్రపంచవ్యాప్తంగా 2015లో 4.62 శాతం నుండి 2022లో 9.06కి దాదాపు రెట్టింపు అయ్యాయి, ఉపాధ్యాయులు వారి ప్రారంభ ఐదేళ్లలో తరచుగా వృత్తిని విడిచిపెట్టారు. ఈ కొరత యొక్క విస్తృత స్వభావాన్ని మరియు దాని సామాజిక-ఆర్థిక ప్రభావాలను అర్థం చేసుకోవడం సమర్థవంతమైన, అన్నింటినీ కలుపుకొని పరిష్కారాలను రూపొందించడంలో కీలకమైనది.ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు సమగ్ర దృక్పథం అవసరం. రిక్రూట్‌మెంట్‌కు మించి, ఉపాధ్యాయుల ప్రేరణ, శ్రేయస్సు, నిలుపుదల, శిక్షణ, పని పరిస్థితులు మరియు సామాజిక స్థితి వంటి అంశాలకు శ్రద్ధ అవసరం. వృత్తిపరమైన అభివృద్ధి, స్వయంప్రతిపత్తి మరియు ఉద్దేశ్యానికి సమానమైన ప్రాప్యతతో ఆకర్షణీయమైన కెరీర్ మార్గాలను సృష్టించడం ఉపాధ్యాయుల ప్రేరణను కొనసాగించడంలో కీలకమైనది. ఈ సమస్య యొక్క బహుముఖ స్వభావాన్ని గుర్తించడం మరియు సమగ్రమైన వ్యూహాలను ప్రతిపాదించడం శాశ్వత పరిష్కారాలను కనుగొనడంలో కీలకం.ఉపాధ్యాయ వృత్తిలో లింగ సమానత్వాన్ని పెంపొందించే సమగ్ర విధానాలు చాలా ముఖ్యమైనవి. విభిన్నమైన టీచింగ్ వర్క్‌ఫోర్స్‌లు వారు సేవలందించే కమ్యూనిటీలను ప్రతిబింబిస్తూ విద్య యొక్క ఔచిత్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. ఉపాధ్యాయ వృత్తిలో పురుషులను నిమగ్నం చేస్తున్నప్పుడు నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా ప్రారంభ సంవత్సరాల్లో విద్యలో, క్లిష్టమైనది. లింగ-సమతుల్య టీచింగ్ వర్క్‌ఫోర్స్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మరియు విద్యా ఫలితాలపై దాని ప్రభావం కలుపుకొని మరియు సమర్థవంతమైన విద్యా వ్యవస్థలను రూపొందించడంలో కీలకమైనది.వేతనాలు, పని పరిస్థితులు మరియు విద్యలో పెట్టుబడి పెంపుదల ఉపాధ్యాయుని శ్రేయస్సు మరియు ప్రేరణను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. నిర్ణయం తీసుకోవడంలో ఉపాధ్యాయులను చేర్చుకోవడం మరియు సహకార పాఠశాల సంస్కృతిని పెంపొందించడం నాణ్యమైన అధ్యాపకులను ఆకర్షించగలదు మరియు నిలుపుకోవచ్చు. అనుభవశూన్యుడు ఉపాధ్యాయులలో తగినంత పెట్టుబడి పెట్టడం వలన అట్రిషన్ తగ్గించవచ్చు మరియు కొరతను స్థిరంగా పరిష్కరించవచ్చు. సమర్థవంతమైన సంస్కరణలను అమలు చేయడానికి ఈ చర్యల యొక్క సూక్ష్మ వివరాలను మరియు బోధనా ప్రకృతి దృశ్యంపై వాటి సంభావ్య ప్రభావాన్ని అన్వేషించడం చాలా అవసరం.2030కి చేరుకుంటున్న తరుణంలో ఉపాధ్యాయుల కొరత పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఉపాధ్యాయులపై యునెస్కో-టీచర్ టాస్క్ ఫోర్స్ యొక్క ప్రపంచ నివేదిక భయంకరమైన గణాంకాలను బహిర్గతం చేసింది. ఈ కొరత కేవలం సంఖ్య కాదు: ఇది ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను బలహీనపరిచే సంక్షోభం. ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ప్రభావం తీవ్రంగా ఉంది, ఇది పెద్ద తరగతి పరిమాణాలు, అధిక భారం ఉన్న విద్యావేత్తలు, విద్యాపరమైన అసమానతలు మరియు విద్యా వ్యవస్థలపై ఆర్థిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఈ కొరత విద్యా నాణ్యత మరియు యాక్సెస్‌పై చూపే తీవ్ర ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ప్రస్తుత ఉపాధ్యాయులకు ఎంత చెల్లించాలో నిర్ణయించడం లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదా ప్రొఫెషనలైజేషన్ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం అనేది ఏదైనా విద్యా వ్యవస్థకు కీలకమైన ఆర్థిక నిర్ణయాలు. అదనంగా, అయితే, అనేక దేశాలు కొత్త టీచింగ్ పొజిషన్ల అంచనా వ్యయాలకు కూడా కారణం కావాలి. తాజా అంచనాల ప్రకారం, మరియు ఎుఆఉ లక్ష్యం 4ని చేరుకోవడానికి, అదనపు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం సార్వత్రిక ప్రాథమిక విద్య కోసం ఏూవి12.8 బిలియన్లు మరియు సార్వత్రిక మాధ్యమిక విద్య కోసం ఏూవి106.8 బిలియన్లు ఖర్చు అవుతుంది.

## పోలీసులకు దేహదారుఢ్య పరీక్షలకు ఉచిత శిక్షణ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20--ఆత్మకూరు సబ్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించి దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా పోలీస్ అధికారుల సూచనలతో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించారు. శుక్రవారం ఆత్మకూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఉచితంగా ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీఎస్పీ హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో దేహదారుఢ్య పరీక్షలకు ఆత్మకూరు గవర్నమెంట్ కళాశాల మైదానం నందు ఉన్నటువంటి మొక్కలను డోజర్ సహాయంతో క్లీన్ చేయించి, రోడ్ రోలర్ తో 100 మీటర్స్ లైన్స్ ,లాంగ్ జంప్, 1600 మీటర్స్ గ్రౌండ్ నందు గుంతలు లేకుండా చదును చేసి శుభ్రపరచడం జరిగింది. అనంతరం ఫిజికల్ టెస్ట్ కు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నేడు 31 మంది పురుషులకు 6 మంది స్త్రీలకు మొత్తం 41 మంది అభ్యర్థులు హాజరవ్వడం జరిగిందన్నారు . పై ఫిజికల్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చుటకు దేవానంద్ మరియు శంకర్ అనే ఇద్దరు ఫిజికల్ డైరెక్టర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ఉచిత శిక్షణ తరగతులను గ్రామీణ/పట్టణ ప్రాంతాలలో ఉండే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పోలీసు అదికారులు తెలిపారు.

## రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్గో సేవల డోర్ డెలివరీ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి,తిరుపతి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ప్రవేశపెట్టిన డోర్ డెలివరీ సౌకర్యానికి సంబంధించిన బ్యానర్ ను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరి సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూ తిరుపతి జిల్లాలోని పలు ప్రదేశాల్లో అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. 50 కేజీల బరువు వరకు బుకింగ్ చేసిన "డోర్ డెలివరి" పార్సల్ మరియు కొరియర్లను వినియోగదారుని ఇంటి వద్దకు నేరుగా చేర్చబడుతాయని తెలిపారు. పార్సల్ కౌంటర్ నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఈ "డోర్ డెలివరి" సేవలను అందించబడతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలలో మరియు పట్టణాలలో ''డోర్ డెలివరి'' సౌకర్యం కల్పించబడినదని, తక్కువ చార్జీలతో సకాలంలో సురక్షితంగా పార్సల్ లను వినియోగదారుల ఇంటి వద్దకు చేర్చబడుతుందని అన్నారు. వినియోగదారులు తమ పార్సల్ బుక్ చేయడానికి క్యాష్ లెస్ డిజిటల్ సేవలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కస్టమర్లు తాము పార్సల్ బుక్ చేసిన తరువాత పార్సల్ ఎక్కడ ఉందో తెలుసుకొనుటకు ట్రాకింగ్ సిస్టం ప్రవేశపెట్టబడినదనీ నందు తెలుసుకొవచ్చునని తెలిపారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఖీఅ కార్గోని ఆదరించవలసినదిగా ఈ సేవలు ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, తిరుపతి, వెంకటగిరి, పుత్తూరు లలో అందుబాటులో ఉన్నవని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ, బస్ స్టేషన్ మేనేజర్ డిఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల్లో వేగాన్ని నియంత్రించేలా తగిన చర్యలు చేపట్టాలి

### నేషనల్ హై వే అధికారులు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం


### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, డిసెంబరు, 20 : రహదారుల్లో అధిక వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వేగ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్య రహదారి ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని, ముఖ్యంగా కర్ణాటక సరిహద్దుల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.. నవంబరు నెలలో 57 ప్రమాదాలు జరుగగా, అందులో 34 మంది చనిపోయారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు..రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అధిక వేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, నందవరం మండలం, ధర్మాపురం గ్రామం వద్ద ఓవర్టేక్ వల్ల కార్, ఆటో ఢీకొనడం వల్ల ముగ్గురు చనిపోయారని, అదే రహదారిలో (ఎన్హెచ్-167) ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ముగ్గురు చనిపోవడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు..ఆ ప్రాంతాన్ని పోలీస్, నేషనల్ హై వే అధికారులు పరిశీలించి వెంటనే ప్రమాదాల నివారణకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, త్వరితగతిన రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, గుంతలను పూడ్చాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలోని పలు రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లకు సంబంధించి ప్రమాదాల నివారణకు ఆయా శాఖలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించిన బ్లాక్ స్పాట్ లలో కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్స్, సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ ఈ తెలిపారు..అవసరమైతే డిఎంఎఫ్ నుండి నిధులు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి సైన్ బోర్డ్స్ తదితర చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. సంతోష్ నగర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలో ఓపెనింగ్స్, రెయిలింగ్ ఎత్తు తక్కువగా ఉండడం వల్ల గత 15 రోజుల్లోనే ముగ్గురు చనిపోయారని ట్రాఫిక్ పోలీసు అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు..ఈ సందర్భంగా ఔఊ 44 ప్రాజెక్ట్ డైరెక్టర్ సమావేశానికి హాజరు కాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. మూడున్నర ఫీట్ ఎత్తుతో రెయిలింగ్ వేయాల్సి ఉండగా కేవలం ఒకటిన్నర ఫీట్ తో రెయిలింగ్ ఎందుకు వేశారని జిల్లా కలెక్టర్ ఎన్హెచ్ 44 అధికారులను ప్రశ్నించారు.. అంతేకాకుండా నెలకు ఒక్కసారి జరిగే రోడ్డు సేఫ్టీ సమావేశాలకు రాకపోతే ఎలా అని కలెక్టర్ ఆగ్రహించారు..మనుషులు చనిపోతుంటే నివారణ చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తే ఎలా అని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..రోడ్ సేఫ్టీ సమావేశాలకు పిడిలు హాజరు కావడం లేదని ఉన్నతాధికారులకు డిఓ లెటర్ సిద్ధం చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు. వెంటనే కొత్త రెయిలింగ్ ను ఏర్పాటు చేయాలని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఆలస్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు..ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర సైడ్ బ్రిడ్జి పనులు, అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ రోడ్ ఏర్పాటుకు సర్వే చేసి తగిన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు వల్ల నగరంలో ట్రాఫిక్ పూర్తిగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్ ఇవ్వడానికి సంబంధించి అవసరమైన స్థలం కోసం బెటాలియన్ కమాండర్ తో మాట్లాడతామని కలెక్టర్ తెలిపారు.. బస్ స్టాండ్ నుండి బెంగళూరు రోడ్డు వైపు ఫ్రీ లెఫ్ట్ కు సంబంధించి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయాలని మున్సిపల్ కమీషనర్, ఎన్హెచ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాజ్ విహార్ కూడలిలో ఆర్ అండ్ బీ ఆఫీస్ ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ తొలగించి వారి కార్యాలయంలోనే ఏర్పాటు చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.నంద్యాల, నందికొట్కూరు, కడప వైపు వెళ్లే బస్సుల్లో కొన్ని బస్సులను రాజ్ విహార్ సర్కిల్ డిపో నుండి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బస్టాండ్ వద్ద రద్దీ తగ్గే అవకాశం ఉంటుందన్నారు. నగరంలో సిసి కెమెరాలు ఏర్పాటుపై మున్సిపల్ కమీషనర్ వివరణ ఇస్తూ ఇప్పటికే 134 కెమెరాలు 6, 8 మెగాపిక్సెల్ తో ఏర్పాటు చేశామని, ఇంకా 22 త్వరలో ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ కు వివరించారు..సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిటిసి శాంతకుమారి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఆర్టిఓ లాల్ సింగ్ చౌహాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్



కోసిగి సర్కిల్ కార్యాలయాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించి ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్ధవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.కోసిగి సర్కిల్ కార్యాలయం పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మొక్కను నాటారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు , యస్బి సిఐ ప్రసాద్, డి.సి.ఆర్.బి సిఐ గుణశేఖర్ బాబు, కోసిగి సిఐ మంజునాథ్ , కోసిగి ఎస్సై చంద్రమోహన్, పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

### హర్షం ప్రకటించిన విద్యార్థులు, అధ్యాపకులు

హైదరాబాద్,కోఠి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెడుతూ శాసనసభ లో తెలంగాణ ప్రభుత్వం బిల్లు పెట్టడం పట్ల యూనివర్సిటీ అధ్యాపకులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఆవరణంలోని దర్బార్ హాల్ ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పులభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల విద్యను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమాన్ని కోరుతూ యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రానికి ఒక మహిళా యూనివర్సిటీ ఉంటే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో విద్యావంతులైన మహిళల పాత్రను పెంచడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. యూనివర్సిటీ బిల్లు ఆమోదం పొందడం పట్ల తెలంగాణ విద్యార్థినులు, ఆడబిడ్డలు, తెలంగాణ సమాజం ముఖ్యమంత్రికి ఋణపడి ఉన్నారన్నారు. అలాగే యూనివర్సిటీ అభివృద్ధిలో, కోర్సుల నిర్వహణలో, విద్యార్థినుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# జనసేన గూటికి ఆమంచి...

ఒంగోలు, డిసెంబర్ 20, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమెహన్. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒకానొక టైంలో జిల్లా రాజకీయాలను ఏలిన నేత. కానీ ఇప్పుడు ఆయన రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. చీరాల సెగ్మెంట్లోని వేటపాలెం జడ్పీటీసీ సభ్యుడిగా గెలిచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆమంచి.. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేసి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 2014లో నవోదయం పార్టీ అభ్యర్థిగా ఆటో గుర్తుపై రెండో సారి పోటీ చేసి చీరాలలో తిరిగి విజయం సాధించారు. తర్వాత టీడీపీలో చేరిన ఆయన.. మంత్రి పదవి ఆశించి.. అది దక్కకపోవడంతో గత ఎన్నికల ముందు వైసీపీ నీడకు చేరారు. 2019 ఎన్నికల్లో చీరాల నుంచి పోటీ చేసిన ఆయన టీడీపీ అభ్యర్థి కరణం బలరామకృష్ణమూర్తి చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కరణం బలరాం వైసీపీలో చేరడంతో.. చీరాలలో కరణం, ఆమంచిల మధ్య ఆధిపత్యపోరు తీవ్ర స్థాయికి చేరింది. వారి విభేదాలకు చెక్ పెట్టడానికి వైసీపీ అధ్యక్షుడు ఆమంచిని పర్చూరు వైసీపీ ఇంచార్జ్ గా పంపారు. అక్కడ గెలవడం కష్టమన్న భావనతో ఆమంచి తిరిగి చీరాలకు వచ్చి అక్కడ నుంచి పోటీ చేయడానికి గ్రౌండ్ వర్క్ కూడా చేశారు. అయితే చీరాల వైసీపీ టికెట్ తనకే దక్కుతుందని ధీమాతో కనిపించిన ఆమంచికి జగన్ షాక్ ఇచ్చారు. చీరాల వైసీపీ టికెట్ ఎమ్మెల్యే బలరాం కుమారుడు కరణం వెంకటేష్‌కు కేటాయించి.. ఆమంచికి పర్చూరు టికెట్ ఆఫర్ చేశారు. అందుకు ఆమంచి తిరస్కరించి.. తన రాజకీయ జీవితం ఇచ్చిన చీరాలకే ఫిక్స్ అవుతానని వైసీపీకి గుడ్ బై చెప్పేశారు.?ఇక గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు ఆమంచి కృష్ణమోహన్. తన ప్రత్యర్థిని ఓడిస్తానని చెప్పి మరి చేసి చూపించారు ఆమంచి. చీరాల నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఆయన.. నలభై వేల ఓట్లు సాధించారు. వైసీపీ తరపున పోటీ చేసిన కరణం వెంకటేశ్ ఓట్లు చీల్చడంలోనూ.. ఆయన ఓటమి లోనూ.. అమంచి చాలా కీలకపాత్రే పోషించారు. మొత్తానికి తాను అనుకున్న గోల్ అయితే రీచ్ అయిన ఆమంచి.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉ న్నా అంత సంతృప్తిగా ఫీల్ కావడం లేదట. ఈ వ్యవహారమే ఇప్పుడు



పొలిటికల్ గా హాట్ టాపిక్ గా మారింది. ఆమంచి కృష్ణ మోహన్ జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఇప్పటికే జనసేన పార్టీ వర్గాలతో సైతం ఆయన సంప్రదింపులు జరిపినట్లు టాక్ నడుస్తుంది. గతంతో కూడా తాను పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలు.. వైసీపీ అధిష్టానం సూచిస్తేనే మాట్లాడినట్టు పలు వేదికల్లో ఓపెన్ గానే వ్యాఖ్యానించారు. ఎలక్షన్ కి ముందు కూడా ఆయన జనసేనలో చేరతారని జోరుగా ప్రచారం జరిగింది. దాంతో మళ్లీ ఆమంచి జనసేన లో జాయినింగ్ అంటూ వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆమంచి కృష్ణమెహన్ సోదరుడు ఆమంచి స్వాములు ఇప్పటికే జనసేన పార్టీలో యాక్టీవ్ గా ఉన్నారు. గత ఎన్నికల్లో గిద్దలూరు, చీరాల నుంచి టికెట్ ఆశించి.. కూటమి సమీకరణాల్లో పోటీ చేయకుండా ఉన్నారు స్వాములు. అయితే గత కొన్నేళ్లుగా అన్న తమ్ముళ్ల మధ్య వైరం ఏర్పడింది. వారిద్దరూ మధ్య మాటలు కట్ అయ్యాయని కూయ అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇద్దరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారడంతో.. ఇద్దరు రాజీకి వచ్చి ఒకే పార్టీలో కొనసాగుతారా అని చర్చ జరుగుతోంది. ఒకవేళ ఇద్దరు ఒకే పార్టీలో ఉంటే జనసేనకు డబుల్ బొనాంజాగా మారతారని అనుకుంటున్నారు. అలానే ఆమంచి బ్రదర్స్ మళ్లీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చక్రం తిప్పే ఛాన్స్ కూడా ఉందని డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే ఆమంచి కృష్ణమెహన్ కు.. మాజీ మంత్రి బాలినేనికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వ్యవహారం ఉందని చెబుతున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కొద్ది కాలం క్రితమే జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. మరి ఈ పరిస్థితుల్లో కృష్ణమెహన్ జనసేనలోకి రావడాన్ని బాలినేని అడ్డకుంటారని కూడా టాక్ నడుస్తోంది. సంక్రాతి తర్వాత జనసేనలో చేరేందుకు ఆమంచి భావిస్తున్నారట. ఇటు పవన్ కళ్యాణ్ నుంచి కూడా ప్రస్తుతానికి ఎటువంటి సిగ్నల్స్ రాలేదని.. ఆ చర్చల్లో ఆమంచి కృష్ణ మోహన్ ఉన్నారని ప్రచారం జరగుతోంది. రాజకీయ భవిష్యత్తు కోసం ఆమంచి కృష్ణ మోహన్ ఏం నిర్ణయం తీసుకోబోతున్నారు ? జనసేనాని ఆయన రాకకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా ? ఆమంచి చేరికను బాలినేని అడ్డుంటారా ? చేరిన తర్వాత అమంచి సోదరులు మళ్లీ కలిసిపోయి ఉమ్మడి జిల్లాలో మళ్లీ చక్రం తిప్పగలరా అని చర్చించుకుంటున్నారు.

# మూడు ముక్కలాటకు చెక్...

విజయవాడ, డిసెంబర్ 20,ఏపీలో ఈ ఏడాది ప్రారంభంలో రాజధానిపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. మూడు రాజధానులకు కట్టుబడిన వైసీపీ ఓవైపు విశాఖలో సీఎం జగన్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభించి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమైంది. అదే సమయంలో విపక్షంలో ఉన్న కూటమి పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ తాము అమరావతి రాజధానికే మద్దతిస్తున్నట్లు తేల్చిచెప్పేశాయి. ఈ తరుణంలో ఏపీ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చే తీర్పు రాజధానికి కీలకంగా మారింది. అప్పటికే వైసీపీ మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభించి దానిపై కోర్టుల్లో కేసులు ఎదుర్కొంటోంది. మరోవైపు అమరావతి రాజధానికి ప్రజల మద్దతు సంపాదించేందుకు కూటమి పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల నాటికి మాత్రం అన్ని పార్టీలు రాజధాని చర్చను పక్కనబెట్టేశాయి. ఎన్నికల్లో మూడు రాజధానులకు మద్దతు అని చెప్తే అమరావతిలో ఓట్లు రావని వైసీపీ.. అలాగే అమరావతి రాజధాని అని చెప్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలో వ్యతిరేకత తప్పదని కూటమి పార్టీలు భయపడ్డాయి. అయితే ఎన్నికల్లో మాత్రం ప్రజలు తాము ఇచ్చే తీర్పు ఆధారంగా రాజదాని నిర్ణయం అవుతుందని భావించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి పార్టీలు ఎవరూ ఊహించని స్థాయిలో భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో వైసీపీ మూడు ముక్కలాటకు చెక్ పడినట్లయింది. అదే సమయంలో అమరావతికి తిరిగి ప్రాణం వచ్చినట్లయింది. గత ఐదేళ్లుగా వైసీపీ మూడు రాజధానుల పేరుతో ఆడిన ఆటతో అమరావతి తీవ్రంగా నష్టపోయింది. ముఖ్యంగా అక్కడ ప్రభుత్వాన్నినమ్మి ఏకంగా 36 వేల ఎకరాల భూములు స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులు ఐదేళ్ల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి వారికి సకాలంలో ఇస్తామన్న కౌలు రావడం కూడా కష్టమైపోయింది. ప్రతీ ఏటా హైకోర్టుకు వెళ్లి మరీ కౌలు తెచ్చుకునే వారురాష్ట్రంలో అధికార మార్పుకు ప్రజలు ఇచ్చిన ఓటు రాజధానిపైనా స్పష్టత ఇచ్చేసింది. ఐదేళ్ల పాటు ఏపీ రాజధాని అంటే ఏదనే ప్రశ్నకు జవాబు కూడా దొరికింది. ఇక కోర్టుల్లో గతంలో రైతులు దాఖలు చేసిన కేసులు వెనక్కి తీసుకోవడమే మిగిలుంది. అటు కూటమి సర్కార్ కూడా అమరావతిలో వేగంగా అడుగులేస్తోంది. వచ్చే జనవరి నుంచి అమరావతిలో పనులు పునఃప్రారంభం కాబోతున్నాయి. అలా ఒక్క ఏడాదిలో రాజధానిపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది

# సినిమాల కోసం పవన్ శాఖలు త్యాగం

హైదరాబాద్, డిసెంబర్ 20, గత ఏడాది కాలంగా రాజకీయాలకే పరిమితం అయ్యారు పవన్ కళ్యాణ్.సంక్రాంతికి ఎన్నికల ప్రచారంలోకి దిగిన పవన్.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సినిమాలపై దృష్టి పెట్టలేదు. ఇప్పుడు నాగబాబు వచ్చిన తరువాత రిలాక్స్ కావాలని భావిస్తున్నారు. మెగా బ్రదర్ నాగబాబు ఎప్పుడు మంత్రివర్గంలోకి వెళ్తారు? ఆయనకు ఇచ్చే శాఖలు ఏంటి? హోంశాఖ ఇస్తారా? సినిమాటోగ్రఫీ శాఖ కేటాయిస్తారా? ఇలా బలమైన చర్చ నడుస్తోంది. మరోవైపు మార్చి వరకు మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదని కూడా ప్రచారం నడుస్తోంది. నేరుగా మంత్రిగా కంటే.. ఎమ్మెల్సీ అయిన తరువాత మంత్రి పదవి ఇవ్వాలని పవన్ పట్టుబడుతున్నట్లు



సమాచారం. మరోవైపు నాగబాబు కొద్ది రోజుల్లోనే మంత్రి పదవి తీసుకుంటారని కూడా ప్రచారం నడుస్తోంది. పవన్ కళ్యాణ్ పెండింగ్ సినిమాలపై దృష్టి పెడతారని.. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేసే అవకాశం ఉందని.. అందుకే నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటారని మరో ప్రచారం అయితే మాత్రం ఉంది.పవన్ చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. అవి వందల కోట్ల రూపాయల బడ్జెట్ తో రూపొందించాల్సినవి. వీలైనప్పుడు సినిమా షూటింగ్లకు పవన్ హాజరవుతున్నారు. కానీ దానికి సమయం చాలడం లేదు. మరోవైపు పవన్ వద్ద పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తో పాటు అటవీ శాఖ వంటి కీలక శాఖలు ఉన్నాయి. వాటికి పాలనాపరమైన సమయం ఎక్కువగా కేటాయించాల్సి ఉంటుంది. అందుకే సినిమా షూటింగ్లకు విలువైన సమయాన్ని కేటాయించలేకపోతున్నట్లు తెలుస్తోంది. నాగబాబు క్యాబినెట్లోకి వస్తే తనకు కొంత వెసులుబాటు దొరుకుతుందని పవన్ ఆశిస్తున్నట్లు సమాచారం. నాగబాబు మంత్రివర్గంలోకి వచ్చిన తరువాత కాస్త రిలాక్స్ అయినా సరే.. అన్ని సినిమాల షూటింగ్ లు పూర్తిచేయాలని పవన్ కళ్యాణ్ పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం. ఆపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణం వంటి ఐదు శాఖలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ తన శాఖల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. అన్నింటిని అధికారుల కే వదిలేయరు. తన ఆలోచనలకు తగ్గట్టు వ్యవహరిస్తుంటారు. అయితే ఇప్పుడు నాగబాబు ఎంట్రీ తో కీలకమైన అటవీ శాఖను ఆయనకు విడిచి పెట్టేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నాగబాబు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి కావడంతో.. సినిమాటోగ్రఫీ శాఖను ఆయనకే విడిచి పెడతారని తెలుస్తోంది. అయితే కందుల దుర్గేష్ వద్ద ఒక పర్యాటక శాఖ మిగులుతుంది. నాగబాబు కు సినిమాటోగ్రఫీ శాఖ వదిలిపెట్టనుండడంతో.. మరో శాఖను ఆయనకు సర్దుబాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మరి అది ఎంతవరకు కార్యరూపం దాల్చుతుందో చూడాలి.

# అలా తీగలాగితే...కదులుతున్న రేషన్ డొంక

కాకినాడ, డిసెంబర్ 20, కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం తరలిస్తున్నారనే ఆరోపణలతో సముద్రంలోనే నిలిపివేసిన స్టెల్లా ఫిష్ లో తనిఖీలు పూర్తి చేసిన అధికారులు.. అందులో రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సముద్రంలోకి పరుగులు పెట్టిన జిల్లా యంత్రాంగం.. పవన్ ఎంట్రీతో మరింత అప్రమత్తమైంది. సముద్రంలో లోడింగ్ కోసం వేచియున్న నౌక దగ్గరకు వెళ్లిన అధికారులు.. దానిని పోర్టు నుంచి వెళ్లకుండా అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. దాంతో.. రేషన్ బియ్యం అక్రమ వ్యవహారం నిజమేనని తేలింది.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్టెల్లా షిప్ ను నిలిపివేసిన అధికారులు.. అందులో 1,320 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు తీవ్రంగా పయత్నాలు చేస్తున్న జిల్లా యంత్రాంగం.. క్రమంగా అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగా తొలుత స్టెల్లా నౌకలోని బియ్యం పైనే దృష్టి సారించింది. ఇక్కడ అధికారుల తనిఖీలు, వెల్లడైన అంశాలపై.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జేసీ రాహుల్ మీనా, ఎస్పీ ఎస్పీ విక్రంత్ పాటిల్ మీడియాకు వివరాలు అందజేశారు.ప్రజలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసన్తూ కోట్లు ఆర్జిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక బృందం ఏర్పాటు చేయగా.. అనుమానాస్పద ప్రాంతాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం తనిఖీల సమయంలో స్టెల్లా నౌకలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. దాంతో.. పూర్తిగా నౌకను పరిశీలించి, తనిఖీలు నిర్వహించేందుకు ఐదు ప్రభుత్వ శాఖలకు చెందిన బృందాలు స్టెల్లా షిప్ లో 12 గంటల పాటు తనిఖీలు నిర్వహించాయి. అందులో.. 4,000 టన్నుల బియ్యాన్ని గుర్తించగా.. వాటి నుంచి శాంపిల్స్ సేకరించి ప్రభుత్వ ల్యాబ్ లకు పంపించారు. అందులో ముందుగా గుర్తించిన 640 టన్నుల రేషన్ బియ్యంతో పాటు అదనంగా మరో 680 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. బియ్యంగా గుర్తించిన సరకును సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ఎగుమతి చేసినట్లు అధికారులు గుర్తించారు. దాంతో.. అసలు వారు ఎక్కడి నుంచి, ఎలా పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్నారు అనే విషయమై పోలీసులు, అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ సంస్థను అడ్డుపెట్టుకుని ఎవరెవరు అక్రమ రవాణా చేస్తున్నారు. వస్తున్న డబ్బుల్లో ఎవరి వాటాలు ఎంత అనే విషయాలపైనా ప్రభుత్వ పెద్దలు గట్టిగానే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కాగా.. స్టెల్లా షిప్ లో దొరికిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన ఉన్నతాధికారులు.. ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. సముద్రంలోని షిప్ లో లోడ్ చేసిన బియ్యాన్ని పూర్తిగా తిరిగి ఒడ్డుకు చేర్చి.. ప్రభుత్వ గోదాములకు చేర్చుతామని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. ఈ బియ్యంతో పాటు యాంకరేజ్ పోర్ట్ లోని బాజీపో 1000 మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని లవాన్ కంపెనీ నుంచి ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచగా.. వాటిని సీజ్ చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాలు, స్వయంగా పర్యవేక్షిస్తుండడంతో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. రైస్ మిల్లుల దగ్గర నుంచి బియ్యం రవాణా చేసే ఆటోల వరకు అన్నింటిపై పోలీసు నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విధానాలు, ఉద్దేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠినంగా ఉంటామన్న అధికారులు.. ఎగుమతిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నిజాయితీగా ఎగుమతులు చేసే వారికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సహకరిస్తాయని ప్రకటించారు.

## జాకెట్లను మాత్రమే దొంగిలిస్తాడు

నరసాపురం,బండి పోయింది ..ఇంట్లో వస్తువు లు , నగదు దూచుకుపోయారు ... ఇలా దొంగతనాలు గురించి సాధారణంగా మనం వింటూ ఉంటాం . అయితే పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ప్రాంతంలో ఓ దొంగ చోరీలు వింతగా ఉన్నాయి వందల సంఖ్యలో దొంగతనాలు చేసిన ఖరీదైన వస్తువుల్ని దోచుకుపోలేదు .ఇంతకీ ఈ వింత దొంగ చేసిన చోరీ లు వింటే మీకే ఆశ్చర్యం కలగక తప్పదు ఎందుకంటే అతను చేసిన చోరీలు ఏమిటంటే మహిళలు ఆరవేసిన జాకెట్లు ఎత్తుకుపోవడం.పశ్చిమగోదావరి నరసాపురం మండలంలో గత ఆరు నెలల నుంచి రాత్రి సమయాల్లో మహిళల జాకెట్లు కనిపించకుండా పోతున్నా యి. బాత్రూంలో బయట ఆరేసిన జాకెట్లను ఎత్తుకెళ్లిపోతుండటంతో గ్రామస్తులు నిగా పెట్టి రాత్రి దొంగ ను పట్టుకున్నారు.అతను సంచిలో జాకెట్లు ఉండటం చూసి షాక్ అయ్యారు. ఇదే మండలం వేముల దీవి గ్రామానికి చెందిన వ్యక్తిగా దొంగను గుర్తించారు. నిలదీయగా ఇప్పుడు వరకు300లకు పైగా జాకెట్లను దొంగలించినట్లు ఒప్పు కున్నాడు. దొంగలించిన జాకెట్లు కాలవల్లో పడేస్తున్నట్టు చెప్పాడు. అతని ప్రవర్తనను గమనించిన గ్రామస్తులు సైకోగా గుర్తించి పోలీసులకు అప్పగించారు.

## పోలీసులకు మెడిటేషన్ కార్యాక్రమం

ఏలూరు ,శుక్రవారం నాడు ఏలూరు పెరేడ్ గ్రౌండ్ లో ప్రపంచ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ సిబ్బంది చే మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ మెడిటేషన్ అనేది మనసు, శరీరం మరియు ఆత్మకు సమతౌల్యం అందించే ప్రాక్టీస్. దీనికి అనేక ఆరోగ్య మరియు మానసిక ప్రయోజనాలు ఉన్నాయిన్నారు.బ్రహ్మ కుమారి ఈశ్వరి విశ్వ విద్యాలయం రాజ యోగి సిస్టర్ లావణ్య, సిస్టర్ బిందు, బ్రహ్మ కుమారి ఫాలోవర్స్ పాల్గొని మెడిటేషన్ వల్ల కలిగే ఉపయోగాలను గురించి పోలీసు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు ఏ ఆర్ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

అల్లూరుఅల్లూరి జిల్లాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. భారీ వర్షాలకు కొత్తవలస కిరండూల్ రైలు మార్గంలో ట్రాక్పై బండరాళ్లు జారిపడ్డాయి. ఈక్రమంలో విశాఖపట్నం నుంచి అరకు వెళ్తున్న గూడ్స్ రైలులో ఒక వాగన్ బొర్రా రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. దీంతో రైళ్ల రాకపోకల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ట్రాక్ను పునరుద్ధించేందుకు రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

## తిరుమల విజన్-2047..ప్రతిపాదనలు ఆహ్వానించిన టీటీడీ

తిరుమల,స్వర్ణాంధ్ర విజన్-2047 కి అనుగుణంగా తిరుమల విజన్-2047అభివృద్ధి పర్యావరణ నిర్వహణ వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047ఈ లక్ష్యం కోసం ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్పీ విడుదల.తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసిన సీఎం చంద్రబాబు తిరుమల విజన్-2047. ప్రతిపాదనలు ఆహ్వానించిన టీటీడీస్వర్ణాంధ్ర విజన్-2047 కి అనుగుణంగా తిరుమల విజన్-2047,అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047ఈ లక్ష్యం కోసం ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్పీ విడుదల తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసిన సీఎం చంద్రబాబు' స్వర్ణాంధ్ర విజన్ ? 2047 కి అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం టీటీడీ ప్రతిపాదనలను ఆహ్వానించింది. పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047 ను టీటీడీ ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్పీని విడుదల చేసింది.ఇటీవల తిరుమలలో జరిగిన సమావేశంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసింది. ఇదే కాకుండా స్వర్ణాంధ్ర విజన్-2047'కి అనుగుణంగా తిరుమలలో కూడా అభివృద్ధి పనులు చేసేందుకు టీటీడీ సిద్ధమైంది .తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలియజే శారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందుచూపుతో భక్తులకు సౌకర్యాలు, వసతిని మెరుగుపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.విజన్ డాక్యుమెంట్-2047 లక్ష్యాలుఆధునిక పట్టణ ప్రణాళిక నిబంధనలను అనుసరిస్తూ తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలు చేయడం.ఉత్తమమైన ప్రణాళికలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యత ఇవ్వడం .ప్రపంచవ్యాప్తంగా తిరుమల ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టీటీడీ ప్రయత్నిస్తుంది.తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుండి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోంది .తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడం .ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరిం చడం.తిరుమలలోని పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపంచడానికి భవిష్య వ్యూహాలను రూపొంది ంచడం.ప్రాముఖ్యత కలిగిన మౌలిక సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయడం.ప్రతిపాదనలకు గడువు-ప్రణాళిక లక్ష్యాలుమూడు వారాల్లోగా ఆసక్తి గల ఏజెన్సీలు తమ ప్రతిపాదనలను మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరి అని స్పష్టం చేసింది. వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణ, ఆధునిక పట్టణ ప్రణాళికలను మిళితం చేసే ఒక బృహుత్తర భవిష్య ప్రణాళికలను రూపొందించడం. తిరుమలలో రాబోయే తరాల్లో మరింతగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యం.

## రసాభాసగా ఆసుపత్రి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

పిఠాపురం డిసెంబర్ 20, పిఠాపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రసాభాసయింది.ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ అయిన పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటోను ఆసుపత్రి అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో జనసైనికులు తీవ్ర అభ్యంతరం తెలపడంతో రసాభాసకు దారితీసింది.పవన్ కళ్యాణ్ ఫొటో ఉన్న ఫ్లెక్సీ తెచ్చిపెట్టేవరకూ కార్యక్రమం మొదలుపెట్టడానికి వీల్లేదంటూ జనసైనికులు భీష్మించి కూర్చోవడంతో అప్పటికప్పుడు ఫ్లెక్సీ తెచ్చిపెట్టారు.అయితే., రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫొటో కూడా పెట్టకుండా కార్యక్రమాన్ని నడిపిస్తుండడంతో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆగ్రహించి అక్కడ్నుంచి బయటకు వెళ్ళిపోయారు.పిఠాపురం నియోజకవర్గంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు ఫొటోగానీ,ఇక్కడి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఫొటోగానీ అధికారులు పెట్టడం మానేశారని,మూడునాలుగు సార్లు ఇలాంటి అనుభవం ఎదురైందని మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియా ముందు ఆవేదన చెందారు.ఇకపై ఇటువంటి పొరపాట్లు పునరావృతమయితే ఉన్నతాధికారులతో చెప్పి సంబంధిత అధికారుల్ని సస్పెండ్ చేయించే చర్యలు కూడా ఉంటాయని వర్మ హెచ్చరించారు..

## జర్నలిస్టులపై దాడులు కేసు లు ఆపాలి.

**జర్నలిస్టుల డిమాండ్.**

**జర్నలిస్టుల కొరకు న్యాయవాదుల ఉచిత న్యాయ పోరాటం. న్యాయవాదుల హామీ.**



విభారే న్యూస్.. డిసెంబర్ 20.కర్నూలు ప్రతినిధి ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులపై దాడులు కేసులు ఆగడం లేదని జర్నలిస్టులు, న్యాయవాదులు తెలిపారు. ఈరోజు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు న్యాయవాదులు కలిసి జర్నలిస్టులపై దాడులు కేసులు ఆపాలి, వారి రక్షణ చట్టం తీసుకురావాలని కోరుతూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు న్యాయవాదులు మాట్లాడుతూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ మేనేజర్ సురేష్ తో పాటు జిల్లాలో జర్నలిస్టులపై దాడులు తప్పుడు కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా రక్షణ చట్టం తీసుకురావలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టులకు న్యాయం అవసరమైతే ఉచితంగా కోర్టు లలో పోరాడుతామన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు తప్పుడు కేసులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు న్యాయవాదులు సురేష్, మీసాల రామస్వామి ,సుబ్బయ్య, రాజేష్ ఐజాక్, ప్రభాకర్, మహేష్, శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ ఆగ్రి సీడ్స్ హైబ్రిడ్ బెండకాయ విత్తనాలతో రైతుల ఇంట్లో సిరుల పంటలే





విభారే న్యూస్ డిసెంబర్ 20.కర్నూలుప్రతినిధి యుఎస్ ఆగ్రిసీడ్స్ వారి యస్ డబ్ల్యూ004 బెండకాయ విత్తనాలతో రైతులు ఇంట్లో సిరుల పంటలే కర్నూలు జిల్లా కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో రైతు ప్రసాద్ పోలంలో ప్రదర్శన క్షేత్రాన్ని కంపెనీ ప్రతినిధులు నిర్వహించి రైతును సన్మానించారు రానున్న రోజుల్లో పెట్టబడి తక్కువగా పెట్టి అధిక దిగుబడి సాధించే బెండకాయ రకాల ను రైతులు ఎన్నుకోవాలి అని కంపెనీ సీనియర్ సెల్స్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు అలాగే కూరగాయల పంటలో వచ్చే చీడపిడలను సకాలంలో గుర్తించి మంచి మందులు పిచుకారి చేసుకోవాలని కంపెనీ ప్రతినిధి రైతులకు తెలిపారు రానున్న రోజుల్లో మంచి దిగుబడి అందించే బెండకాయ విత్తనాలను అందించడంలో యుఎస్ కంపెనీ ముందువరుసలో వుంటుంది అని కంపెనీ సీనియర్ సెల్స్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు ఈకార్యక్రమంలో కోడుమూరు ,వెల్దుర్తి పరిసరాల్లో సూమారు 150మంది రైతులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో రైతులతోపాటు కంపెనీ ఎఫ్డివో మహనంది మరియు విత్తనాలు షాప్ యజమానులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో మైనర్ బాలుడి హాల్ చల్

పిఠాపురం,మైనర్ బాలుడు మద్యం సేవించడమే కాకుండా ఇద్దరు వ్యక్తులపై బీరు సీసాతో దాడి చేసిన ఘటన కాకినాడ జిల్లా గొల్లప్రోలులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒక బాలుడు మద్యం సేవించి గొల్లప్రోలు మెయిన్ రోడ్డులో తిరుగుతూ కనిపించిన వారిని భయభ్రాంతులకు గురిచేశాడు. దారి వెంట ఉన్న సైకిళ్లను కాలితో తన్నుతు భీభత్సం సృష్టించాడు. గొల్లప్రోలు మెయిన్ రోడ్డు పక్కన ఉన్న అక్కి రెడ్డి వీరబాబు సైకిల్ను కాలితో తన్ని పడగొట్టడంతో సైకిల్ ఎందుకు తన్నావని అడిగిన వీరబాబుపై పక్కనే పడి ఉన్న ఖాళీ బీరు సీసాతో దాడికి దిగాడు. గాయాలు పాలైన వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## విత్తన శుద్ధి చేసిన నీటిని పంట కాల్వల్లో వదలరాదు



**---జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20--విత్తన శుద్ధి చేసిన నీటిని పంట కాల్వల్లో వదలరాదని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో భవ్య సీడ్స్. బబ్బురి ఆగ్రో ఇండస్ట్రీస్ నందు ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చెయ్యాలన్నారు. కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపే ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీ వారిగా రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు , ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు అందరూ ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థ లను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చెయ్యాలని తెలిపారు ,శుద్ధి చేసాకా వెలువడిన నీటిని పంట పొలాలకి వదలరాదని హెచ్చరించారు , వదిలిన యెడల విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు , ప్రతీ నెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిలువల రిపోర్ట్ ని కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారి ,నంద్యాల వారి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారికి అందచేయాలని సూచించారు. అదేవిధంగా విత్తన చట్టం 1966 కి అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు . సిబ్బంది ఉన్నారు .

## ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులపై న్యాయ, హోం మంత్రుల సమీక్ష-



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20--రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రులు ఫరూక్, అనిత మాట్లాడారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశానుసారం సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు, ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించడం జరిగింది. సమీక్ష సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, హోం శాఖ కార్యదర్శి తదితర ముఖ్యమైన అధికార బృందం పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ విజయవాడలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్బీపేట ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తేనేటి విందు కార్యక్రమానికి క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

## నవజీవన్ బధిర బాలలకు నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ



**దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20--నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాలలో 150 మంది బాలలకు నిత్యావసర వస్తువుల కిట్లు పంపిణీ చేయడం జరిగిందని నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ పేర్కొన్నారు . డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, ఆర్.ఆర్.ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రవికాంత్ రెడ్డి, సిసింద్రీ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ వకుళ క్రాంతి ల సౌజన్యంతో నిత్యావసర కిట్లను అందజేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రత్యేక పాఠశాలలకు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు . పాఠశాలలో ఉన్న బధిర బాలలందరికీ ఐఎంఏ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామని, తద్వారా వారు ఉచిత ఓపిడి సేవలు నంద్యాలలో పొందవచ్చని అన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ కల్పన మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం ఆధ్వర్యంలో త్వరలో నవజీవన్ పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన,డాక్టర్ నర్మద, డాక్టర్ అనూష, డాక్టర్ మధుసూదన రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి,నవజీవన్ పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, సిస్టర్ శిరీష, అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్ , అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బధిర బాలలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. వినికిడి లేకపోయినప్పటికీ, సంగీతానికి, పాటలో ఉన్న భావానికి అనుగుణంగా డాన్స్ మాస్టర్ సైగలతో ఇచ్చే సూచనలకు చక్కటి నృత్యాన్ని ప్రదర్శించారు. డాక్టర్ కల్పన, డాక్టర్ నర్మద, డాక్టర్ అనూష, డాక్టర్ మధుసూదన రెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి లను డాక్టర్ రవి కృష్ణ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు.

## తాగునీటి కనెక్షన్ కొరకు బైటీపేట కాలనీలోని ఉద్రిక్తత

బేతంచర్ల: పట్టణంలోని బైటిపెట కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ పైప్ లైన్ విషయంలో ఉధృకత నెలకొంది కాలనీకి చెందిన మహిళలు బోరుబావి నుండి మినరల్ వాటర్ ప్లాంట్ కు తరలించవద్దని కాలనీ వాసులు అడ్డుకున్నారు.నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,సీఐ వెంకటేశ్వరరావు,ఎస్సై రమేష్ బాబు,నాయకులు ఆధ్వర్యంలో నచ్చ చెప్పాలని ప్రయత్నించిన కాలనీ వాసులు ఒప్పుకోలేదు అదనంగా బోరుబావిని ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలని కాలనీ నివాసులు కోరారు.అనంతరం పైప్ లైన్ మాత్రం వేసి కనెక్షన్ ఆకాలనీ ప్రజల అభిప్రాయమేరకు వేస్తామని కమిషనర్ తెలిపారు.

## పోలీసు సమస్యల కోసమే గ్రీవియన్స్ డే

**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న తొమ్మిది మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనిశుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలిపారు .

## పి.ఆర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 20--నంద్యాల స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన పిఆర్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ప్రభాకర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని నూతన హంగులతో , మరి ఎన్నో వెరైటీ లతో ఏర్పాటుచేసిన పి ఆర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎస్పిజి గ్రౌండ్ ఆవరణంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని . భారీ బహుబలి సెట్టింగ్ తో హైదరాబాద్ కి వెళ్లవలసిన అవసరం లేకుండా నంద్యాల లోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లలు పెద్దలు అందరూ ఆహ్లాదకరంగా ఆడుకునే వస్తువులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని . ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో దేవనగర్ ప్రభాకర్ , కొండా రెడ్డి , ఉప్పరి సురేష్ , జోసఫ్ , ఎబినేజర్ , దీపక్ రెడ్డి , సుబ్బు , నవీన్ , గోవింద నాయుడు , బుగ్గ రాముడు , పృధ్విరాజ్ యాదవ్ , గుల్లి , కాజా , వేణు , కరీం , గని , గుప్తా , రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి.

**అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.**

తిరుపతి, తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 42 మంది నిందితులను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి లో హాజరు పరిచారు. వ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం ×42 మందికి ×4,20,000 /- జరిమానా విధించారు.. ఈ యేడాది లో 1 కోటి 31 లక్షల 30 వేలు డ్రంకెన్ డ్రైవ్ వల్ల జరిమానా ప్రభుత్వానికి చేరింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**